

నవభూమి
పాలమూరు
అనుబంధం
05 ఏప్రిల్,2025 శనివారం పేజిలు:4
www.epaper.navabhoomi.in

## జూరాల పోలీస్ ఔట్ పోస్ట్ నూతన భవనానికి
# భూమి పూజ చేసిన తెలంగాణ డిజిపి

- జూరాల డ్యాం భద్రతకు సందర్శకులకు చెక్ పోస్ట్ అందుబాటులో ఉంటుంది
- తెలంగాణ రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్
- అమరచింత మండల ప్రజల కల నెరవేర బోతుంది
- త్వరలోనే ప్రజలకు అందుబాటులో పోలీస్ అవుట్ పోస్టు ఏర్పాటు





**వనపర్తి ఏప్రిల్ 04(నవభూమి ప్రతినిధి):** అత్యాధునిక అంగులతో జూరాల పోలీస్ ఔట్ పోస్ట్ నూతన భవన నిర్మాణంను త్వందరలో పూర్తి చేసి ప్రజా సేవల నిమిత్తం అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ తెలిపారు. జూరాల పోలీస్ ఔట్ పోస్ట్ నూతన భవన నిర్మాణానికి శనివారం డీజీపీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్ రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఏం.రమేష్, మల్టీ జోన్ -%××% ఐజిపి వి.సత్యనారాయణ, జోగుళాంబ జోన్ - 7 డి ఐజి ఎల్. ఎస్. చౌహాన్, వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ గారితో కలిసి భూమి పూజ నిర్వహించి, శంకు స్థాపన శిల పలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం నూతనంగా నిర్మించే జూరాల పోలీస్ ఔట్ పోస్ట్ ప్రదేశంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ అత్యాధునిక అంగులతో జూరాల పోలీస్ అవుట్ పోస్టు నూతన భవనాన్ని 1 కోటి 50 లక్షలతో నిర్మించడం జరుగుతుందని అందుకు సంబంధించి శనివారం భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రజలందరికీ పోలీస్ స్టేషన్ అందుబాటులో ఉండి పారదర్శకంగా సత్వర సేవలు అందించేలా పోలీస్ శాఖ కృషి చేస్తుందని అన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అమరచింత మండలం జూరాల పోలీస్ అవుట్ పోస్ట్ నూతన నిర్మాణానికి శంకుస్థాపన చెయ్యడం అభినందనీయమని అమరచింత మండల ప్రజల కల నెరవేర బోతుందని, పోలీస్ అవుట్ పోస్ట్ వెళ్లాలంటే డ్యాం దగ్గరికి వెళ్ళవలసిన పరిస్థితి ఉండేది. కానీ నేటితో ఆ సమస్యను పరిష్కరించడం మండల కేంద్రంలోని జూరాల పోలీస్ నిర్మాణంకు భూమి పూజ చేయడం జరిగిందని, త్వరలోనే ప్రజలకు అందుబాటులో పోలీస్ అవుట్ పోస్టును ఏర్పాటు కావడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పోలీస్ హౌసింగ్ బోర్డ్ చైర్మన్ ఆర్, గుర్నాథ్ రెడ్డి. తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్, ఐజి రమేష్ రెడ్డి, మల్టీజోన్ -2 ఐజి సత్యనారాయణ , జోగులాంబ జోన్ డిఐజిఎల్ ఎస్ చౌహన్, వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, వనపర్తి ఏఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు, ఆత్మకూరు సిఐ శివకుమార్, అమరచింత ఎస్సై సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





## పాలమూరు జిల్లా అభివృద్ధి కోసం
# ప్రత్యేక నిధులు



**భూత్పూర్ :** పాలమూరు జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక నిధులను తీసుకువస్తానని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. శు క్రవారం పట్టణ పరిధిలోని గోపులాపూర్ గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు ఏటా వందల కోట్లను మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. పేదలు ఆరోగ్యం ఉండడానికి సన్నబియ్యం పంపిణీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అన్నారు. అనంతరం గ్రామంలో వీధుల గుండా పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో 11 కేవీ, 33 కేవీ విద్యుత్ తీగలు ఇండ్ల మీదుగా ఉండడాన్ని గమనించి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. డ్రైనేజీ , సీసీ రోడ్డు లేక ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్థులు ఎమ్మెల్యేకు వివరించారు. భూత్పూర్ నుంచి గోప్లాపూర్ వరకు వెళ్తున్న రోడ్డు గుంతల మయంగా మారడంతో ఈ రోడ్డును పునరుద్ధరించాలని కోరారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న వార్షికోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే హాజరై సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ నూరుల్ నజీబ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నవీన్ గౌడ్, జిహెచ్ఎం ఆనందమ్మ, కాంగ్రెస్ మండల నాయకులు హర్యానాయక్, విజయ్, బోరింగ్ నర్సింలు, ఆనంద్, మశ్చందర్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి కలను సహకారం చేసిన రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్



# ఎమ్మెల్యే వంశీకృష్ణని పరామర్శించిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి,ఏప్రిల్ 4, నవభూమి:-** హైదరాబాద్ లో నాగర్ కర్నూల్ జిల్లా పార్టీ అధ్యక్షులు అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గుండె ఆపరేషన్ జరిగి ఓల్డ్ ఎమ్మెల్యే క్వాటర్స్ లో విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి,నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జ్ మధుసూదన్ రెడ్డి కల్వకుర్తి కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డిఎమ్మెల్యే వంశీకృష్ణ ని పరామర్శించి, ఆరోగ్య పరిస్థితితుల గురించి అడిగి తెలుసుకున్నారు.

# రూ.25 లక్షలతో ఇంద్రానగర్ కాలనీకి ప్రధాన రోడ్డు పనులు ప్రారంభం

### కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్



**కల్వకుర్తి,ఏప్రిల్ 4,నవభూమి:-** కల్వకుర్తి పట్టణంలోని ఇంద్రానగర్ కాలనీలో శుక్రవారం కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ 25 లక్షలతో ఇంద్ర నగర్ కమాన్ నుంచి 18 ఫీట్ల వెడల్పు 220 మీటర్ల పొడవు.సి.సి.రోడ్డునుప్రారంభించడానికి కల్వకుర్తి మున్సిపాలిటీ అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది.సి.సి.రోడ్డు పనులను త్వరలోనే నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి.శానవాజ్ ఖాన్. మార్కెట్ డైరెక్టర్ రమాకాంత్. మాజీ కౌన్సిలర్ పద్మ చిన్న. సిత్తారి శీను.గోవింద ఆంజనేయులు. షాకేర్. పోలాప్రవీణ్ కుమార్.రామరాజు.మంజూరు. పాండురంగారెడ్డి ఇంద్రానగర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతుడు కుటుంబానికి ఆర్థిక సహాయం

**కల్వకుర్తి,ఏప్రిల్ 4,నవభూమి:-**కల్వకుర్తి నియోజకవర్గంకల్వకుర్తి మండలంలోని గుండూరు గ్రామానికి చెందిన బోడ బీరప్ప అనారోగ్యంతో చనిపోయిన విషయాన్ని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ,కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్య ప్రకాష్ రావు ఆధ్వర్యంలో మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ %డ% ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్ సహకారంతో మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం అధ్యక్షుడు%డ% కౌన్సిలర్ సూర్య ప్రకాష్ రావు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు నాగేంద్రము,నాగయ్య, కృష్ణయ్య,బీరప్ప,మల్లేష్, జంగమయ్య తదితరులు పాల్గొన్నారు.



### పేదింటి కలను సహకారం చేసిన రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్‌ను

# అభినందించిన మాజీ మంత్రి హరీష్ రావు

- ఆరుగ్యారెంటీలు కాదు అరగారంటీలు కూడా నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వం
- కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీష్ రావు నిప్పులు చెరిగారు
- రేవంత్ రెడ్డి కూలగొట్టుడు తప్ప కట్టుడు తెల్వని ఏకైక సీఎం
- దమ్ముంటే బందోబస్తు లేకుండా ప్రజల్లో తిరగాలని సవాల్



**మాడుగుల,ఏప్రిల్ 4,నవభూమి:-**పేదింటి కలను సహకారం చేసిన జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ సేవలను మాజీమంత్రి, సిద్దిపేట్ శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు తోటు మాజీ మంత్రి, మహేశ్వరం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి లు అభినందించారు. కడ్తాల్ మండలంలోని ముద్విన్ గ్రామంలో గత ఏడాది రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రారంభమైన ఇంటిని గురువారం హరీష్ రావు చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రస్టు చైర్మన్, మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ పేద ప్రజలకు తన ట్రస్టు ద్వారా చేస్తున్న సేవలను కొని ఆడారు. మున్ముందు తన ట్రస్ట్ పేద ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని సూచించారు. అనంతరం సిరికొండ గ్రామ పంచాయతీ పరిధిలో బోయిన్ గుట్ట తండాలో సేవాలాల్ మహారాజ్, అంబేద్కర్, మహాత్మా గాంధీ విగ్రహాలను ఆవిష్కరించారు. అనంతరం సభలో పాల్గొన్న హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వం పై నిప్పులు జరిగారు. కేసీఆర్ ప్రభుత్వం ఉన్నంతకాలం అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే హరిగోశలు పడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో అరహామీ కూడా నెరవేర్చలేదని పండిపడ్డారు. తెలంగాణ ప్రజలను అనేక హరిగోశలు పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి త్వరలో తగిన బుద్ధి చెప్పాలని సూచించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చిత్తశుద్ధిగా పనిచేస్తే ఇన్ని సమస్యలు ఎందుకు ఉంటాయని ప్రైరయ్యారు. ప్రజా పాలనను గాలికి వదిలి తన కుటుంబ ఆదాయాన్ని పెంచుకుంటున్నాడని సూచించారు. దమ్ముంటే రేవంత్ రెడ్డి బందోబస్తు లేకుండా బోయిన గుట్ట తండకు రావాలని సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి సర్కార్ ది మాయ మాటలు తప్ప చేతలు ఒక్కటి లేదని అన్నారు. ప్రజలను మోసం చేసింది కాకుండా చివరికి దేవుళ్ళను కూడా ఒట్టేసి మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి,





ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాంపాల్ నాయక్ జడ్పిటిసిలు ఉప్పల వెంకటేష్, అనురాధపత్యా నాయక్, విజితా రెడ్డి, మాజీ ఎంపీపీలు మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపిటిసిలు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

### వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయ

# నిర్మాణ స్థలాన్ని పరిశీలన

- స్థలాన్ని పరిశీలించిన మంత్రి జిల్లా పార్టీ కార్యాలయ నిర్మాణానికి స్థలం అనుకూలంగా ఉంది
- జి-మధుసూదన్ రెడ్డి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి
- మంత్రి జూపల్లి కృష్ణారావు, దేవరకద్ర శాసనసభ్యులు
- వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి

**వనపర్తి ఏప్రిల్ 04(నవభూమి ప్రతినిధి):** వనపర్తి మండల పరిధిలోని శనివారం రాజపేట శివారులోని 73/2 సర్వే నెంబర్ లో గల ఎకరం స్థలంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని నిర్మించనున్నట్లు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు, దేవరకద్ర శాసనసభ్యులు జి.మధుసూదన్





రెడ్డి గార్లతో కలిసి వనపర్తి శాసనసభ్యులు మేఘా రెడ్డి స్థల పరిశీలన చేశారు. స్థలాన్ని పరిశీలించిన మంత్రి జిల్లా పార్టీ కార్యాలయ నిర్మాణానికి స్థలం చాలా అనుకూలంగా ఉందని వెంటనే పనులు ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి కి సూచించారు. స్థలాన్ని పరిశీలించిన మంత్రి జిల్లా పార్టీ కార్యాలయ నిర్మాణానికి స్థలం చాలా అనుకూలంగా ఉందని వెంటనే పనులు ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని మంత్రి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్



**తలకొండపల్లి,ఏప్రిల్ 4,నవభూమి:-** రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం మాదాయ పల్లి గ్రామానికి చెందిన కడ్తాల లక్ష్మయ్య గురువారం సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది.గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 3000(మూడువేల రూపాయలు) ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ హైమావతి రామస్వామి, యాదయ్య, సుధాకర్, దశరథం, లక్ష్మీనారాయణ, పరంజ్యోతి,యాదయ్య,శేఖర్,యాదయ్య,పెంటయ్య, రామస్వామి,శేకర్, మైసయ్య, జంగయ్య, మైసయ్య, లక్ష్మయ్య, మల్లేష్, పరుశరాములు, పర్వతాలు, సత్యం, రాజు, రవి, కుమార్, భగవంతు, రమేష్, శ్రీశైలం, అశోక్, వినోద్, సతీష్, ప్రశాంత్, గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దాహార్తి తీర్చిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

### బోరు బావిని ప్రారంభించిన ఎమ్మెల్యే

### తాగునీటి సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే కు

### కాలనీవాసులు మండల కేంద్ర ప్రజలు కృతజ్ఞతలు

### వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి

**వనపర్తి ఏప్రిల్ 04 నవభూమి :** గోపాల్పేట మండల కేంద్రం హనుమాన్ల గడ్డ రామ్ నగర్ కాలనీలో గత కొంతకాలంగా ఏర్పడిన తాగునీటి సమస్యను వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పరిష్కరించారు. ప్రజల ఇబ్బందులను గుర్తించిన ఎమ్మెల్యే తన సొంత నిధులతో బోరుబావిని తవ్వించి అందుకు సంబంధించిన మోటర్, విద్యుత్ కనెక్షన్లను ఏర్పాటు చేయించారు. ఈ క్రమంలో శుక్రవారం ఎమ్మెల్యే బోరు బావిని ప్రారంభించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని కాలనీలో బోరుబావి తవ్వించి తాగునీటి సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే కు కాలనీవాసులు మండల కేంద్ర ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సత్యశీలరెడ్డి, శివన్న, శివాలు, కొంకి వెంకటేష్, గంట వెంకట్ రెడ్డి, కొంకలి కృష్ణయ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





### వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్మడానికి వచ్చే రైతులకు

## ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలి

- రైతుల కోసం కొనుగోలు కేంద్రంలో టెంట్ , తాగునీరు, కుర్చీలు ఏర్పాటు చేయాలి
- ఐకెపి పీపీసీ నిర్వాహకులకు ధాన్యం కొనుగోలుపై అవగాహన కార్యక్రమం
- ప్రతిరోజు తప్పక రిజిస్టర్ నిర్వహించాలి
- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి





**వనపర్తి ఏప్రిల్ 04 నవభూమి :** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్మడానికి వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. శుక్రవారం పెబ్బేరు మండల పరిధిలోని కంచిరావుపల్లి గ్రామ రైతువేదికలో పిఎసిఎస్, ఐకెపి పీపీసీ నిర్వాహకులకు ధాన్యం కొనుగోలు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్మడానికి వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. రైతుల కోసం కొనుగోలు కేంద్రంలో టెంట్ , తాగునీరు, కుర్చీలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతిరోజు తప్పక రిజిస్టర్ నిర్వహించాలని, రైతులు ధాన్యం తెచ్చినప్పుడు తేమ ఎంత ఉంది అనే విషయాలను అందులో రాయాలని సూచించారు. సన్న రకం వరి ధాన్యాన్ని గుర్తించడంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్ లు తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రభుత్వం సన్నాలకు రూ. 500 బోనస్ కల్పిస్తున్న నేపథ్యంలో ధాన్యాన్ని గుర్తించడంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ డిజిటల్ గ్రేయిన్ కాలిబర్ మీటర్ ను తీసుకొని ధాన్యాన్ని గుర్తించడం నేర్చుకోవాలని చెప్పారు. సన్న రకం వరి ధాన్యానికి, దొడ్డు రకానికి వేరువేరుగా కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత మిల్లుకు పంపిన వెంటనే ట్రక్ షీట్ తెప్పించుకొని రైతులకు వేగంగా నగదు చేరే విధంగా పనిచేయాలన్నారు. అసలైన సన్నాలు వేసిన రైతులు నష్టపోకుండా జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. ఏమైనా సందేహాలు ఉంటే వెంటనే ఏఈఓ లను సంప్రదించలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ శిక్షణకు వచ్చిన పి పి సి నిర్వాహకులను కొందరిని పిలిచి వారికి ఇంత మేరా అర్థమైంది అనే విషయాన్ని పరీక్షించి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు నాయక్, జిల్లా సహకార అధికారి ప్రసాదరావు, తాసిల్దార్ లక్ష్మి, ఎంపీడీవో రవీంద్ర, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పెబ్బేరు కృష్ణవేణి హై స్కూల్‌లో సైన్స్ ఫెయిర్

- విద్యార్థుల్లో నూతనంగా వస్తున్నటువంటి మార్పులకు అనుగుణంగా ఎక్స్పరిమెంట్ తయారు
- భవిష్యత్ భావితరాలకు ప్రయోగాల ద్వారా మంచి మంచి ఉపకారణలు తయారు చేయాలి
- విద్యార్థునుల సృజనాత్మక శక్తిని వెలికితీయుటకు ఇలాంటి కార్యక్రమాలు తోడ్పడతాయి
- ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి జయరాములు
- పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాఘవేందర్ గౌడ్





**వనపర్తి ఏప్రిల్ 04(నవభూమి ప్రతినిధి):** పెబ్బేరు మున్సిపాలిటీ లో గల కృష్ణవేణి హై స్కూల్ ఆవరణ లో శనివారం సైన్స్ ఫెయిర్ నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు 40 కి పైగా ఎక్స్పరిమెంట్స్ తయారు చేయడం జరిగింది. ముఖ్యంగా ఈ యొక్క కార్యక్రమంలో దీర్ఘకాలిక వ్యాధులైనటువంటి బిపి, డయాబెటిస్ మరియు కిడ్నీ సంబంధిత వ్యాధుల గురించి అవగాహన వచ్చే విధంగా ఎక్స్పరిమెంట్లను తయారు చేసి విద్యార్థులు చూపరులను ఆకట్టుకున్నారు. ఈయొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి జయరాములు ప్రారంభించడం జరిగింది. విద్యార్థులు తయారు చేసినటువంటి అనేక ఎక్స్పరిమెంట్లను స్వయంగా వెళ్లి తయారు చేసే విధానాన్ని వాటి వల్ల ఉపయోగాలను విద్యార్థిని విద్యార్థులను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థునుల సృజనాత్మక శక్తిని వెలికితీయుటకు ఇలాంటి కార్యక్రమాలు తోడ్పడతాయని అదేవిధంగా మారుతున్న జీవన విధానానికి తగ్గట్లుగా ప్రయోగాలు చేయాలని అదేవిధంగా భవిష్యత్ భావితరాలకు ప్రయోగాల ద్వారా మంచి మంచి ఉపకారణలు తయారు చేయాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడడం అభినందించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఈ యొక్క కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అదేవిధంగా విద్యార్థుల్లో నూతనంగా వస్తున్నటువంటి మార్పులకు అనుగుణంగా ఎక్స్పరిమెంట్ తయారు చేసే విధంగా పాఠశాల ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని తెలియజేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కాశీ విశ్వనాథ్, సురేష్ రవి,రామకృష్ణ,ఫరుక్, హరీష్,అనిల్, తిరుమలేష్,మానస సల్మా,ప్రవల్లిక, మహాలక్ష్మి,జ్యోతి, శశికళ, పద్మ,తేజ విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే

### శివుడికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

### నైవేద్యం సమర్పించి, ప్రత్యేక హారతులు ఇచ్చిన ఎమ్మెల్యే

### భక్తులకు అన్నప్రసాద వితరణ

### వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి







**వనపర్తి ఏప్రిల్ 04నవభూమి :** గోపాల్ పేట్ మండలం ఏదుట్ల గ్రామంలోని శివాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన శివుడికి ప్రత్యేక పూజలు చేశారు. నూతనంగా ఏర్పాటు చేసిన ధ్వస్తంభం వద్ద కొబ్బరికాయలు కొట్టి నైవేద్యం సమర్పించిన ఎమ్మెల్యే ప్రత్యేక హారతులు ఇచ్చి పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ సత్య శీలా రెడ్డి, జయపాల్ రెడ్డి, వెల్టూరు మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, నాగిరెడ్డి, కొంకి వెంకటేష్ సురేష్ గౌడ్, రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాంటిస్సోరి ప్లేవే స్కూల్‌లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

**వనపర్తి ఏప్రిల్ 04నవభూమి :**మాంటిస్సోరి ప్లే వే స్కూల్ పాఠశాల నందు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ దాదాపుగా 120 మంది విద్యార్థినీ, విద్యార్థులంతా ఉపాధ్యాయులుగా ఒకరోజు తమ విధులను నిర్వర్తించి గొప్ప అనుభూతిని పొందడం జరిగింది. అని విద్యార్థులను కొనియాడడం జరిగింది. నేటి బాలలను రేపటి పౌరులుగా తీర్చిదిద్దడం ఒక్క ఉపాధ్యాయుడికి మాత్రమే సాధ్యమైనటువంటిది ఈ ఉపాధ్యాయ వృత్తి అని మాట్లాడటం జరిగింది. ఈరోజు విధులు నిర్వహించిన విద్యార్థులు కూడా మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది కఠినమైనది కూడా అని వారు చెప్పడం జరిగింది. కలెక్టర్ గా సింధు, డిప్యూటీ కలెక్టర్ గా సాహితి, డిఈఓ గా వసంత, ఎంఈఓ గా ప్రణీత, హెచ్ ఎం గా లావణ్య, టీచర్లు గా, పిఇటి లు గా విధులు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.



### నేరాలను నియంత్రించడంలో, నిందితులను గుర్తించడంలో

# సీసీ కెమెరాల పాత్ర కీలకం

- ◆ మస్తీపూర్ గ్రామస్తుడైన ఐజిపి రమేష్ రెడ్డి, గ్రామస్తులు సహకారంతో ఏర్పాటు
- ◆ ప్రజలు తమ వ్యక్తిగత భద్రత కోసం సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి
- ◆ నేర రహిత సమాజ నిర్మాణం సాధ్యం ◆ తెలంగాణ రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్














**వనపర్తి ఏప్రిల్ 04(నవభూమి ప్రతినిధి):** నేరాలను నియంత్రించడంలో నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలంగాణ రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ అన్నారు. అమరచింత మండలం గ్రామం మస్తీపూర్ గ్రామస్తుడైన ఐజిపి రమేష్ రెడ్డి, గ్రామస్తులు సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను 46 అధునాతన సీసీ కెమెరాలను అమరచింత మండలం మస్తిపూరు గ్రామంలో ప్రధాన చౌరస్తాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను తెలంగాణ డిజిపి డాక్టర్ జితేందర్ తెలంగాణ పోలీస్ హౌసింగ్ బోర్డ్ చైర్మన్ ఆర్.గుర్నాథ్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్, ఐజి రమేష్ రెడ్డి, మల్టీజోన్ -2 ఐజి సత్యనారాయణ, జోగులాంబ జోన్ డిఐజి, ఎల్ ఎస్ చౌహన్, వనపర్తి ఎస్పీ రావుల గిరిధర్ తో కలిసి సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా డిజిపి డాక్టర్ జితేందర్ మాట్లాడుతూ నేరాలను నియంత్రించడంలో నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలంగాణ డిజిపి డాక్టర్ జితేందర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలను డిజిపి కోరారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం వల్ల కొత్త వ్యక్తులు ఎవరైనా వచ్చిన తెలుస్తుందని, ఎక్కడ ఎలాంటి అలజడి జరిగిన వెంటనే పోలీసులు చేరుకుని నివారించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. సిసి కెమెరాలకు జిపిఎస్ కనెక్ట్ చేయడం వల్ల అమరచింత మస్తీపూర్ నుండి జిల్లా కమాండ్ కంట్రోల్ కు, హైదరాబాద్ కమాండ్ కంట్రోల్ కి అనుసంధానం చేసి వీక్షించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. నేరాలు నియంత్రించవచ్చని తద్వారానే నేర రహిత సమాజ నిర్మాణం సాధ్యమని, సీసీ కెమెరాల వల్ల నేరాల నియంత్రణ, శాంతి భద్రతలు కాపాడేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడుతాయన్నారు. పట్టణ, మండల, అన్ని గ్రామాల ప్రజలు, వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అదుపు చేయవచ్చని, దొంగతనాలు నివారించేందుకు అవకాశం మరియు అసాంఘిక కార్యక్రమాలు నిర్మూలించే అవకాశం ఉంటుందని తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు తదితర ఘటనలు జరిగిన సమయంలో సీసీ కెమెరాల ద్వారా వారిని గుర్తించి పట్టుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం అని, సీసీ కెమెరాలు 24 గంటల నిరంతరం పనిచేస్తాయని తెలిపారు. జిల్లాలో నేరాల అదుపు చేయడానికి పోలీసులతోపాటు ప్రజలను, స్వచ్ఛంద సంస్థలను, వ్యాపారస్తులను భాగస్వామ్యం చేయడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ అందుబాటులో ఉన్నందున ప్రతి ఒక్కరు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అందుకు వ్యాపారస్తులు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని పోలీసుల సహకారంతో మస్తీ పూర్ గ్రామంలోనే కాకుండా మక్తల్ నియోజకవర్గం మొత్తం సీసీ కెమెరాలు ఏర్పాటుకు ప్రతి ఒక్కరి సహకారం అవసరముంటుందని తెలిపారు.జిల్లాలో నేరాలు నిర్మూలించడానికి, ఎలాంటి అల్లర్లు జరగిన సీసీ కెమెరాల ద్వారా గుర్తించి నిందితులను అరెస్టు చేయడం జరుగుతుందని అమరచింత నుండి కాకుండా హైదరాబాద్ కమాండ్ కంట్రోల్ నుండి వీక్షించడం జరుగుతుంది అని తెలిపారు. ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా మస్తీపూర్ గ్రామంలో అధునాతన సీసీ కెమెరాలు ఏర్పాటుకు ముందుకు వచ్చిన ఐజి రమేష్ రెడ్డి ని, గ్రామస్తులను డీజిపిగా అభినందించి వారిని ఘనంగా సన్మానించడం జరిగింది. వీరిని ఆదర్శంగా తీసుకొని జిల్లాలో ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ పోలీస్ హౌసింగ్ బోర్డ్ చైర్మన్ ఆర్, గుర్నాథ్ రెడ్డి. తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్, ఐజి రమేష్ రెడ్డి, మల్టీజోన్ -2 ఐజి సత్యనారాయణ, జోగులాంబ జోన్ డిఐజి ఎల్ ఎస్ చౌహన్, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, వనపర్తి ఎస్పీ రావుల గిరిధర్, వనపర్తి ఏఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు, ఆత్మకూరు సిఐ శివకుమార్, అమరచింత ఎస్సై సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## మహబూబ్ నగర్ టాస్ కోఆర్డినేటర్‌ను తొలగించండి

**మహబూబ్ నగర్ నవభూమి :** టాస్ మహబూబ్ నగర్ జిల్లా కోఆర్డినేటర్ పోస్టులో అక్రమంగా నియమితులైన (జడ్పీహెచ్ఎస్ మూసాపేట ఎస్ఏ ఇంగ్లీష్) ఉపాధ్యాయుడు ఎం.శివయ్యను తొలగించి ప్రభుత్వ యాజమాన్య పరిధిలో అర్హులైన స్కూల్ అసిస్టెంట్‌ను నియమించాలని ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం(జీటీఏ) నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని రోడ్లు భవనాల శాఖ అతిథి గృహం ఎదుట వారు ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా జీటీఏ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వి.రమేశ్, జంబు కిశోర్, గౌరవ అధ్యక్షుడు నాగం రఘురామిరెడ్డి తదితరులు మాట్లాడుతూ.. ప్రభుత్వ జీవో 1214 తేదీ 12.08.1997 ప్రకారం లోకల్ బాడీ మేనేజ్మెంట్ టీచర్ ఈ పోస్టుకు అనర్హులని తెలిపారు. శివయ్య నియామకం జీవోకు విరుద్ధంగా ఉందని ఆరోపించారు. ప్రభుత్వ యాజమాన్య పరిధిలో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్‌నే టాస్ కోఆర్డినేటర్‌గా నియమించాలని నిబంధనలు స్పష్టంగా చేస్తున్నా.. కొందరు అధికారులు ఇలాంటి అక్రమాలకు పాల్పడి అనర్హులకు పట్టం కడుతున్నారని ఆరోపించారు. బాధ్యతారాహితంగా వ్యవహరిస్తూ.. ప్రభుత్వ జీవోలకు తిలోదకాలు ఇస్తుండటం విడ్డూరంగా ఉందన్నారు.